క్లుప్తంగా

కల్వర్టు ప్రారంభం



నూతన కల్వర్టును ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

విజయనగరం: నగరంలోని పీడబ్ల్యూడీ మార్కెట్ ప్రాంతంలో నూతనంగా నిర్మించిన కల్వర్టును డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి ప్రారంభించారు. రూ.35 లక్షలతో నిర్మించిన కల్వర్టు ప్రజలకు ఎంతో ఉపయుక్తంగా నిలవనుంది. నిత్యం వర్తకులు, వినియోగదారుల రాకపోకలతో రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో కల్వర్టు నిర్మాణం పట్ల స్థానికులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇచ్చిన మాట ప్రకారం త్వరితగతిన కల్వర్టు నిర్మాణానికి సహకరించిన డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామికి స్థానిక వర్తకులు, వ్యాపారవేత్తలు ఘనంగా సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ లయాయాదవ్, ఎవర్ణ కుమారస్వామి, కేదారశెట్టి లక్ష్మణమూర్తి, వర్తక సంఘ నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమాను సద్వినియోగం చేసుకోవాలి

పూసపాటిరేగ: వైఎస్సార్ బీమాను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ జి.రామారావు అన్నారు. మండలంలోని వెల్దూరులో జరిగిన ఓ కార్యక్రమంలో గ్రామానికి చెందిన కెళ్ల సత్యవతికి 5 లక్షల రూపాయల బీమా చెక్‌ను శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ మహంతి శ్రీనివాసరావు, తహసీల్దార్ ఇ.భాస్కరరావు, దారపు గున్నారెడ్డి, దారపు అప్పలసూర్రెడ్డి, నాయిన సత్యవతి, లంకలపల్లి గాయత్రి, తదితరులు పాల్గొన్నారు.

పవన్ కల్యాణ్ క్షమాపణ చెప్పాలి



నిరసన తెలియజేస్తున్న వలంటీర్లు

పూసపాటిరేగ: జనసేన అధినేత పవన్‌కల్యాణ్ వలంటీర్లపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు క్షమాపణ చెప్పాలని వెల్దూరు సచివాలయం వలంటీర్లు డిమాండ్ చేశారు. ఈ మేరకు సచివాలయం ఎదుట శుక్రవారం నిరసన చేపట్టి, పవన్ కల్యాణ్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వలంటీర్లు మాట్లాడుతూ, ప్రజలకు నిస్వార్థంగా సేవలందిస్తున్న తమపై లేనిపోని ఆరోపణలు చేయడం తగదన్నారు. ఊసరవెల్లిలా గంటకోమాట ఆడుతున్న పవన్‌ను ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. కార్యక్రమలో వలంటీర్లు దారపు వెంకటలక్ష్మి, సోమాదుల భూదేవి, శైలజ, ఉషా, తదితరులున్నారు.

ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం

భోగాపురం: మహిళలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని రిటైర్డ్ పీడీ డాక్టర్ శాండి రాబర్ట్ అన్నారు. శుక్రవారం స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో మహిళల ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అంగన్‌వాడీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళలు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. అలాగే మహిళలు ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీడీపీఓ ఎస్తేరురాణి, ఏసీడీపీఓ తవిటి నాయుడు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- ఈస్ట్‌కోస్ట్ రైల్వే డివిజనల్ మేనేజర్ అనూప్ శతపతి



మాట్లాడుతున్న డీఆర్‌ఎం అనూప్ శతపతి

విజయనగరం టౌన్: రైల్వే అధికారులు నిబంధనలకు లోబడి పనిచేయాలని, విధులు నిర్వహించే సమయంలో ఎటువంటి షార్ట్‌కట్ టెక్నిక్స్ వాడవద్దని ఈస్ట్‌కోస్ట్ రైల్వే డివిజనల్ మేనేజర్ అనూప్ శతపతి సూచించారు. శుక్రవారం స్థానిక రైల్వే ఇనిస్టిట్యూట్‌లో 'రుతుపవనాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వర్క్ సైట్ ప్రొటెక్షన్' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డివిజన్‌లో రైల్వేభద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వబడిందన్నారు. వర్షాకాలంలో తీసుకోవాల్సిన భద్రతా అంశాలు, రక్షణ చర్యలపై వివరించారు. కార్యక్రమంలో డివిజనల్ ఇంజినీర్ ఏకే మెహరన్, సీనియర్ డివిజనల్ సేఫ్టీ ఆఫీసర్ మెహ్విష్ బ్రహ్మ, వివిధ విభాగాల నుంచి అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

సీసీ కాలువల నాణ్యత పరిశీలన

దెంకాడ: మండలంలోని పినతాడివాడ, ఒమ్మిపేట గ్రామాల్లో ఇటీవల నిర్మించిన సీసీ కాలువల నాణ్యతను ఆర్‌డబ్ల్యూఎస్, క్వాలిటీ కంట్రోల్ అధికారులు శుక్రవారం పరిశీలించారు. పినతాడివాడ గ్రామంలో రూ.6.40 లక్షల అంచనా విలువతో నాలుగు పనులు.. ఒమ్మిపేటలో రూ.4.90 లక్షలతో మూడు పనులు చేసినట్లు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి ఏఈఎస్ రాజన్ తెలిపారు. కార్యక్రమంలో ఈఈ రాజన్, క్వాలిటీ కంట్రోల్ డీఈ ప్రభాత్, ఆర్‌డబ్ల్యూఎస్ జె. వైకుంఠనాయుడు, ఏఈలు చైతన్య, ప్రవీణ్‌శంకర్, సర్పంచ్ లెంక లక్ష్మణరావు, తదితరులు తెలిపారు.

జగనన్న సురక్షతో అర్హులకు న్యాయం

- ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్‌బాబు



నెల్లిమర్ల రూరల్: మహిళకు ధ్రువపత్రాన్ని అందిస్తున్న ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్‌బాబు

నెల్లిమర్ల రూరల్: అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమం ప్రవేశపెట్టారని ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్‌బాబు అన్నారు. ఎమ్మెల్సీ స్వగ్రామమైన మొయిదలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ, కార్యక్రమంలో భాగంగా వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు, గృహసారథులు ప్రతి ఇంటికీ వెళ్లి సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. సచివాలయాల ద్వారా ఇప్పటికే ఉన్న ఊరిలోనే ప్రభుత్వ సేవలు అందుతున్నాయని.. ఒక వేళ ఎవరికైనా అర్హత ఉండి లబ్ధి చేకూరకపోతే జగనన్న సురక్ష కార్యక్రమంతో సమస్యలు పరిష్కారమవుతాయని చెప్పారు. సచివాలయ సిబ్బంది, వలంటీర్లు బాధ్యతగా వ్యవహరించి ప్రతి ఇంటికీ వెళ్లాలని, సీఎం జగన్ మోహన్‌రెడ్డి లక్ష్యంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం లబ్ధిదారులకు ధ్రువపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ అంబళ్ల సుధారాణి, జెడ్పీటీసీ సభ్యుడు గదల సన్యాసినాయుడు, డీసీసీబీ వైస్ చైర్మన్ చనమళ్ల వెంకటరమణ, ఎంపీటీసీ సభ్యుడు పెనుమత్స సంతోష్‌బాబు, ఎంపీడీఓ గిరిబాల, టూరిజం బోర్డు డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, సర్పంచ్ అట్టాడ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

సత్వర సేవలు..

నెల్లిమర్ల రూరల్: జగనన్న సురక్షతో ప్రజలకు సత్వర సేవలు అందుతున్నాయని ఎంపీపీ అంబళ్ల సుధారాణి అన్నారు. మండలంలోని ఒమ్మిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఉన్న ఊరిలోనే ప్రభుత్వ సేవలు నిష్పక్షపాతంగా అందించాలనే మంచి ఉద్దేశంతో సీఎం జగన్ మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ప్రజలకు జవాబుదారీతనం ఉండాలనేదే జగనన్న సురక్ష కార్యక్రమం ఉద్దేశమన్నారు. ఎటువంటి సర్వీస్ చార్జీలు లేకుండా గ్రామ సచివాలయాల పరిధిలో సత్వరమే 11 రకాల సేవలు ఉచితంగా అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో రైల్వే బోర్డు సలహా మండలి సభ్యుడు అంబళ్ల శ్రీరాములనాయుడు, తహసీల్దార్ రమణరాజు, ఈఓపీఆర్‌డీ హెచ్. భానోజీరావు, వ్యవసాయ సలహా మండలి సభ్యుడు దురగాశి ఎర్రంనాయుడు, తదితరులు పాల్గొన్నారు.



నెల్లిమర్ల రూరల్: ఒమ్మిలో ధ్రువపత్రాన్ని అందజేస్తున్న ఎంపీపీ అంబళ్ల సుధారాణి, తదితరులు

అర్హులకు మేలు..

పూసపాటిరేగ: జగనన్న సురక్ష ద్వారా అర్హత ఉన్న ప్రతి కుటుంబానికీ లబ్ధి చేకూరుతోందని ఎంపీడీఓ జి.రామారావు, జేసీఎస్ కన్వీనర్ మహంతి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని వెల్దూరు సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 750 మందికి వివిధ రకాల ధ్రువపత్రాలు అందజేశారు. అనంతరం ఎంపీడీఓ, జేసీఎస్ కన్వీనర్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమంలో 11 రకాల ధ్రువపత్రాలు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. సీఎం జగన్ మోహన్‌రెడ్డి అత్యంత పారదర్శకంగా పాలన సాగిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఎన్. సత్యనారాయణరాజు, తహసీల్దార్ ఇ.భాస్కరరావు, ఏపీఎం పెంటంనాయుడు, ప్రజాప్రతినిధులు దారపు గున్నారెడ్డి, దారపు అప్పలసూరిరెడ్డి, నాయిన సత్యవతి, లంకలపల్లి గాయత్రి, రాంబాబు, ప్రసాద్, రమణ, శ్రీనివాసురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



పూసపాటిరేగ: వెల్దూరులో ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎంపీడీఓ రామారావు, జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాసరావు, తదితరులు

ముఖ్యమంత్రి ప్రోత్సాహంతోనే అభివృద్ధి



జొన్నగుడ్డిలో కల్యాణ మంటపం నిర్మాణానికి సంబంధించిన శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే, తదితరులు

- డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

విజయనగరం: ప్రజా సంక్షేమాన్ని కాంక్షించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తమలాంటి నాయకులకు ఇస్తున్న ప్రోత్సాహంతోనే అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. నగరంలోని వివిధ ప్రాంతాలలో రూ.1.05 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ ముచ్చు లయాయాదవ్‌తో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు. 26వ డివిజన్ జొన్నగుడ్డిలో కల్యాణ మంటపం నిర్మాణానికి.. 27వ డివిజన్ రింగ్‌రోడ్‌లో కాలువ నిర్మాణానికి.. 28వ డివిజన్‌లోని రాజీవ్‌నగర్ కాలనీలో.. దాసన్నపేట రైతుబజార్ సమీపంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ, కోటీ ఐదు లక్షల రూపాయలతో నగరంలో వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించామన్నారు. శంకుస్థాపన మాస మహోత్సవాలలో భాగంగా నెల రోజులపాటు ప్రతిరోజూ ఏదో ఒక ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేస్తున్నామని చెప్పారు. మొత్తం 116 పనులను ప్రారంభించనున్నామని తెలిపారు. ప్రజలకు సంపూర్ణ మౌలిక సదుపాయాలు కల్పించాలన్న ఉద్దేశంతో నగరమంతా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు దుప్పాడ సునీత, జాకీర్ హుస్సేన్, నాయిని పద్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు ఎవర్ణ కుమారస్వామి, నాయన మహేష్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ స్టోర్‌ను సందర్శించిన సీఎండీ

నెల్లిమర్ల రూరల్: పట్టణంలో ఉన్న జిల్లా విద్యుత్ స్టోర్‌ను ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ శుక్రవారం సందర్శించారు. అక్కడి సిబ్బందితో మాట్లాడి విద్యుత్ స్టోర్‌లో లోటుపాట్లను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ పరికరాల ఎగుమతులు, దిగుమతులు.. కొత్త ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు.. జిల్లా పరిధిలో ఉన్న సబ్ స్టేషన్‌లకు స్టోర్ ద్వారా అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. ఈ నేపథ్యంలో పలువురు హమాలీలు తమ సమస్యలపై సీఎండీకి వినతిపత్రం సమర్పించారు.

జిల్లా కేంద్రంలో వర్షం



విజయనగరం మెయిన్‌రోడ్డు బజారులో కురుస్తున్న వర్షం

విజయనగరం: కొద్ది రోజులుగా ఉక్కపోతతో అవస్థలు పడుతున్న ప్రజానీకం శుక్రవారం సాయంత్రం కురిసిన మోస్తారు వర్షంతో సేదదీరారు. ఉరుముల శబ్దాలతో సుమారు గంట పాటు వర్షం కురిసింది. పాఠశాలల విడిచిపెట్టే సమయంలో వర్షం కురవటంతో విద్యార్థులు, వివిధ అవసరాల నిమిత్తం బయటకు వచ్చిన వారు ఇబ్బంది పడ్డారు.

డీవీజీకి అభినందనలు



డీవీజీని అభినందిస్తున్న జయచంద్రనాయుడు, భాస్కరరావు, అప్పలనాయుడు

విజయనగరం ఫోర్ట్: రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా నియమించబడిన డాక్టర్ డీవీజీ శంకరరావును ఆయన నివాసంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) రాష్ట్ర అధ్యక్షుడు (ఎలక్ట్) ముద్రు జయచంద్రనాయుడు, డీఎంహెచ్‌ఓ ఎస్. భాస్కరరావు, ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సంబంగి అప్పలనాయుడులు శుక్రవారం కలిసి అభినందనలు తెలియజేశారు. భవిష్యత్‌లో మరిన్ని పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.

ప్రజలకు మెరుగైన పౌర సేవలు

- డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి



సచివాలయం ప్రారంభోత్సవంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల, వైఎస్సార్‌సీపీ నగర అధ్యక్షుడు ఆశపు వేణు

విజయనగరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టిన సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు మెరుగైన పౌర సేవలందించాలని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి సూచించారు. కార్పొరేషన్ కార్యాలయ సమీపంలో ఏర్పాటు చేసిన 61వ నంబర్ సచివాలయాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన కార్యదర్శులతో కాసేపు మాట్లాడి పలు సూచనలు చేశారు. అనంతరం కమిషనర్ ఆర్. శ్రీరాములనాయుడు మాట్లాడుతూ, నగర పరిధిలో 476 కుటుంబాలకు సంబంధించి 61వ సచివాలయం అవసరం ఉండగా విషయాన్ని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి దృష్టికి తీసుకువెళ్లామన్నారు. వెంటనే స్పందించిన ఆయన ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి భవనం ఏర్పాటయ్యేలా కృషి చేశారని చెప్పారు. ఇప్పటికే జగనన్న సురక్ష పథకం ద్వారా 11 రకాల ధ్రువీకరణ పత్రాలను అందజేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఇతర సేవలను కూడా సచివాలయం ద్వారా నేరుగా పొందవచ్చన్నారు. కార్యక్రమంలో మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ లయాయాదవ్, ఫ్లోర్‌లీడర్ ఎస్‌వీవీ రాజేష్, వైఎస్సార్‌సీపీ నగర అధ్యక్షుడు ఆశపు వేణు, కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి పెద్దపీట

- ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్‌బాబు
- సీసీ డ్రెయిన్ల ఏర్పాటుకు రూ.5 లక్షల విలువ చేసే భూమి దానం



సీసీ డ్రెయిన్ల నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్‌బాబు

నెల్లిమర్ల రూరల్: గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్‌బాబు అన్నారు. ఆయన స్వగ్రామమైన మండలంలోని మొయిదలో సుమారు రూ.15 లక్షల జెడ్పీ నిధులతో నిర్మించనున్న సీసీ డ్రెయిన్ల నిర్మాణానికి శుక్రవారం ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పెనుమత్స మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లు లాంటివన్నారు. గత పాలకులు శంకుస్థాపనలతోనే సరిపెట్టగా.. నేడు అభివృద్ధి పనులు పూర్తి చేసి ప్రారంభిస్తున్నామని చెప్పారు. గ్రామాల్లో రైతు భరోసా, సచివాలయం, వెల్‌నెస్ కేంద్రాలను అందుబాటులోకి తీసుకువచ్చిన ఘనత తమ ప్రభుత్వానిదేనన్నారు. నాడు – నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారాయని చెప్పారు. అభివృద్ధిని చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు ఎన్నికల లబ్ధికోసం లేనిపోని ఆరోపణలు చేస్తున్నాయని, ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ అంబళ్ల సుధారాణి, జెడ్పీటీసీ సభ్యుడు గదల సన్యాసినాయుడు, రైల్వే బోర్డు మెంబర్ అంబళ్ల శ్రీరాములనాయుడు, డీసీసీబీ వైస్ చైర్మన్ చనమళ్ల వెంకటరమణ, ఎంపీటీసీ సభ్యుడు పెనుమత్స సంతోష్ బాబు, ఎంపీడీఓ గిరిబాల, టూరిజం బోర్డు డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, సర్పంచ్ అట్టాడ కృష్ణ, నాయకులు లెంక గోవింద, యడ్ల గోవిందరావు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ భూ దానం..

గ్రామంలో సీసీ డ్రెయిన్ల నిర్మాణానికి సంబంధించి ప్రధాన కాలువ ఏర్పాటుకు ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్‌బాబు సుమారు రూ.5 లక్షల విలువ చేసే ఆరు సెంట్ల భూమిని దానం చేశారు. ఇప్పటికే గ్రామంలో పశువుల ఆస్పత్రి, ప్రాథమిక, ఉన్నత పాఠశాల, సహకార బ్యాంక్, బీసీ హాస్టల్, కమ్యూనిటీ హాల్, ఉన్నత పాఠశాల, వేంకటేశ్వరస్వామి ఆలయం, కల్యాణ మంటపం తదితర వాటికి పెనుమత్స కుటుంబం సుమారు 12 ఎకరాల వరకు భూమిని దానం చేసింది.. అలాగే గ్రామానికి చెందిన ఇళ్లు లేని నిరుపేదలకు సుమారు రెండెకరాల భూమిని కూడా వితరణగా ఇచ్చారు. తాజాగా డ్రెయిన్ల ఏర్పాటుకు భూ వితరణ చేయడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఉపాధ్యాయులకు శిక్షణ



ఉపాధ్యాయులకు అవగాహన కల్పిస్తున్న ప్రిన్సిపాల్ తిరుపతినాయుడు

నెల్లిమర్ల రూరల్: నగర పంచాయతీ పరిధిలోని స్థానిక వేణుగోపాలపురం ప్రభుత్వ డైట్ కళాశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయులకు జీవన నైపుణ్యాలపై శుక్రవారం అవగాహన కల్పించారు. మేజిక్ బస్సు సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిక్షణ శిబిరాన్ని డైట్ ప్రిన్సిపాల్ తిరుపతినాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు జీవన నైపుణ్యాలను అలవర్చుకొని విజయం సాధించే విధంగా ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలన్నారు. కార్యక్రమంలో మేజిక్ బస్ ఇండియా సంస్థ రీజనల్ మేనేజర్ అనిల్‌కుమార్, జిల్లా కో ఆర్డినేటర్ కిల్లంపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వలంటీర్ సేవలపై విమర్శలా...

- వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ జోనల్ ఇన్‌చార్జ్ డీవీజీ శంకరరావు



డీవీజీ శంకరరావు

విజయనగరం: రాష్ట్రంలో వలంటీర్ వ్యవస్థ ఒక నవ్యమైన ఆలోచనకు సవ్యమైన కార్యాచరణ నిరూపించుకుందని వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ జోనల్ ఇన్‌చార్జ్, మాజీ ఎంపీ డీవీజీ శంకరరావు పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటనల విడుదల చేశారు. మన దేశంలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు పట్టాలు తప్పడానికి ముఖ్య కారణం క్షేత్ర స్థాయిలో అమలుపై పర్యవేక్షణ కొరవడడమే ప్రధాన కారణమని తెలిపారు. దీన్ని గుర్తించిన రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం వలంటీర్ వ్యవస్థ తెచ్చిందని, విజయవంతమైందని కొనియాడారు. యాభై ఇళ్లకు ఒక వలంటీర్‌కు గౌరవభృతి కల్పించి ప్రభుత్వం నియమించిందని, ఆ ప్రాంతంలోనే నివాసమున్న ఆ వలంటీర్ ఇంటింటికి వెళ్లి పథకాలు అందిస్తున్నారన్నారు. వలంటీర్ వ్యవస్థను విమర్శించడమంటే సామాజిక ద్రోహంగా అభివర్ణించాల్సి ఉంటుందన్నారు. అంతిమంగా అందరికీ నష్టం జరిగే అవకాశం ఉందని తెలిపారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో కూడా వలంటీర్లు ప్రాణాలకు తెగించి సేవలు అందించిన విషయం మరువకూడదని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలను కడదాకా చేర్చడంలో ప్రముఖ పాత్ర వలంటీర్లదేనని కొనియాడారు. రాష్ట్రంలో రెండున్నర లక్షల మంది వలంటీర్లలో సగం మంది ఆడపడుచులుండడం మరో ప్రగతిశీల ఆచరణగా పేర్కొన్నారు. అటువంటి వ్యవస్థపై విమర్శలు సరికాదని తెలిపారు.

లింగ నిర్ధారణ వెల్లడిస్తే చర్యలు

- డీఎంహెచ్‌ఓ భాస్కరరావు

విజయనగరం ఫోర్ట్: లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని డీఎంహెచ్‌ఓ ఎస్. భాస్కరరావు హెచ్చరించారు. శుక్రవారం స్థానిక జిల్లా వైద్యారోగ్యశాఖ కార్యాలయంలో గర్భస్థ ధారణపూర్వ, గర్భస్థ పిండ ప్రక్రియ చట్టం 1994 అమలుపై ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రోగ్రాం అధికారులు విధిగా స్కానింగ్ సెంటర్లను పరిశీలించాలని ఆదేశించారు. సరోగసి రెగ్యులేషన్ చట్టం 2021 ప్రకారం జిల్లాలోని ఫెర్టిలిటీ కేంద్రాలు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. ఏఆర్టీ క్లినిక్ లెవల్ -1 కు రూ. 50 వేలు.. లెవల్ -2 కు రూ. 2,00,000 డిస్ట్రిక్ అప్రోప్రియేట్ అథారిటీ పేరున జాతీయ బ్యాంక్‌లో డీడీ తీయాలని సూచించారు. కార్యక్రమంలో డీఎల్‌ఓ డాక్టర్ సూర్యనారాయణ, డీఐఓ అచ్యుతకుమారి, ఎన్‌సీడీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ రవికుమార్, డెమో చిన్నతల్లి, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యాన్ని పర్యవేక్షించాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి నాగమణి



కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి నాగమణి

భోగాపురం: పాఠశాలలో చదువుతున్న బాలికలకు రుచికరమైన భోజనం అందించడంతో పాటు వారి ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని జిల్లా న్యాయమూర్తి కె.నాగమణి కేజీబీవీ ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ టి.అరుణకు సూచించారు. శుక్రవారం స్థానిక కస్తూరిబా పాఠశాలలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని ఆమె పరిశీలించారు. రక్తహీనతతో బాధపడుతున్న విద్యార్థినులకు క్రమం తప్పకుండా మందులు ఇవ్వాలన్నారు. అనంతరం నిర్వహించిన సభలో ఆమె మాట్లాడుతూ, తమ పిల్లలు బాగా చదువుకుని ఉన్నత స్థానాలు అధిరోహించాలనే లక్ష్యంతో తల్లిదండ్రులు కష్టపడి చదివిస్తున్నారని చెప్పారు. బాగా చదువుకుని తల్లిదండ్రులు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ మధ్య కాలంలో ప్రేమ పేరుతో ఎక్కువ మంది సమయాన్ని వృథా చేసుకుంటున్నారని, విద్యార్థులు ఒక నిర్ణయం తీసుకునేముందు బాగా ఆలోచించుకోవాలని సూచించారు. ఎవరైనా శారీరకంగా, మానసికంగా వేధిస్తే వెంటనే పోలీసులు లేదా తన దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో డీసీహెచ్‌ఎస్ బి. గౌరీశంకరరావు, డిప్యూటీ డీఈఓ వాసుదేవరావు, తహసీల్దార్ బంగార్రాజు, ఎంపీడీఓ అప్పలనాయుడు, ఎస్సై కృష్ణమూర్తి, ఎంఈఓ రమణమూర్తి, డాక్టర్ వెంకటేష్, అడ్వకేట్ కూమార్ పైలా, ఎరుకొండ వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

పాలనలో నూతన సంస్కరణలు



48వ డివిజన్‌లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల, తదితరులు



5వ డివిజన్ నవాబుపేటలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్న డిప్యూటీ మేయర్లు

విజయనగరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తనదైన శైలిలో పాలనలో నూతన సంస్కరణలకు చేపట్టి ప్రజలకు మేలు చేస్తున్నారని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. శుక్రవారం సాయంత్రం నగరంలోని 48వ డివిజన్ గాజులరేగ, శాలివీధిలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పథకాల అమలు తీరుపై ఆరా తీశారు. అలాగే ఒక్కో కుటుంబానికి కలిగిన లబ్ధిని వివరిస్తూ ముఖ్యమంత్రి సందేశంతో కూడిన బుక్‌లెట్లను పంపిణీ చేశారు. అనంతరం మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ.. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో రాష్ట్రంలో సుపరిపాలన సాగుతోందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాలతో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్ని ప్రాంతాలలో తిరుగుతూ అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారన్నారు. పీఏసీఎస్ అధ్యక్షుడు మధు మాట్లాడుతూ, అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ కార్యక్రమాలు అందజేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కార్పొరేటర్ నడిపిల్లి ఆదినారాయణ, పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

5వ డివిజన్ పరిధిలోని నవాబుపేటలో.....

ప్రభుత్వ పనితీరు పట్ల ప్రజలు ఎంత సంతోషంగా ఉన్నారో తెలియజెప్పడానికి నేడు లభిస్తున్న ప్రజాదరణే నిదర్శనమని నగర డిప్యూటీ మేయర్ ముచ్చు లయాయాదవ్ అన్నారు. నగరంలోని 5వ డివిజన్ పరిధి దాసన్నపేట, నవాబుపేట పరిసర ప్రాంతాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్లు కోలగట్ల శ్రావణి, లయాయాదవ్ మాట్లాడుతూ.. నవరత్న పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయడంతో పాటు అవి సక్రమంగా ప్రజలకు చేరువవుతున్నాయో, లేదో తెలుసుకునేందుకు స్వయంగా ప్రజాప్రతినిధులు, అధికారులే ఇంటింటికీ వెళ్లడం మునుపెన్నడూ లేదన్నారు. క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలున్నా తెలుసుకుని వెంటనే పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలంతా అండగా నిలవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్‌పర్సన్ నడిపేన శశిభార్గవి, స్థానిక కార్పొరేటర్ గాదం మురళి, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిధులతో ఉపయోగకర పనులు

- ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమంది

విజయనగరం ఫోర్ట్: ప్రభుత్వ నిధులను ఉపయోగకర పనుల కోసం ఖర్చు చేయాలని ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమంది అన్నారు. శుక్రవారం స్థానిక విద్యుత్ భవన్‌లో ఏపీఈపీడీసీఎల్ అధికారులతో డివిజన్ల వారీగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏపీఈపీడీసీఎల్ పరిధిలో ఖర్చు చేసిన నిధులకు కచ్చితమైన రికార్డులు నిర్వహించాలన్నారు. వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించడంతో పాటు సమస్యలను సకాలంలో పరిష్కరించాలని స్పష్టం చేశారు. ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసిన వారికి మీటర్లు త్వరితగతిన అందించాలని తెలిపారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల కోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలించి రైతులకు అండగా నిలబడాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ ముప్వల లక్ష్మణరావు, ఈఈ నాగిరెడ్డి కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో ఆస్పత్రిలో చేర్చాలి

విజయనగరం ఫోర్ట్: ఆపదలో ఉన్న రోగులను సకాలంలో ఆస్పత్రికి చేర్చాలని 108 అరబిందో ఎమర్జెన్సీ మెడికల్ సర్వీసెస్ సంస్థ ఆన్‌జాబ్ ట్రైనర్ ఆలుబిల్లి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం స్థానిక 108 సంస్థ కార్యాలయంలో ఈఎంటీలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి ప్రథమ చికిత్స చేసి సకాలంలో ఆస్పత్రికి చేర్చాలన్నారు. వృత్తి పట్ల అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో 108 జిల్లా మేనేజర్ ఎస్. మన్మథనాయుడు, ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్స్ అవనాపు సాయి షణ్ముఖ, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.